మా కస్టమర్ దేవుళ్ళకు క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి మరియు ఉగాది శుభాకాంక్షలతో...
జయశ్రీ సూపర్ మార్కెట్
వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి 2000/- కొనుగోలుపై స్క్రాచ్ కార్డ్ పొందండి
50/- ల నుంచి 5,000/- వరకు తక్షణ నగదు బహుమతి అందుకోండి
16-11-2023 నుండి ఆఫర్ ప్రారంభం
వాట్సాప్ ఆర్డర్ కొరకు : 98491 99396, 95530 73739
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (నెహ్రూ బజార్, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (వాటర్ ట్యాంక్ ఎదురు వీధి, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (గ్రీన్ పార్క్ రెస్టారెంట్ ఎదురు, కంభం)
1500/- ఆపై కొనుగోలు పై ఉచిత హోమ్ డెలివరి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 05 మంగళవారం సంపుటి : 27 సంచిక : 267

# సంక్షేమ పథకాల సృష్టికర్త జగనన్న

**- మంత్రి ఆదిమూలపు సురేష్**



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: పేద బడుగు బలహీన వర్గాలకు పాదయాత్ర సమయం లో వారి సమస్యలను గమనించి వారు ఉన్నతికై సంక్షేమ పథకాలను అమలు చేసిన సంక్షేమ పథకాల సృష్టికర్త వైయస్ జగన్ అని పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూల పు సురేష్ అన్నారు. మండలంలోని బోయిల పల్లె పంచాయతీలో సోమవారం గడపగడ పకు ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హాజరైన మంత్రి సురేష్ కు ప్రజ ల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు దోచుకో, దాచుకో అన్న రీతిలో పరిపాలన కొనసాగించార ని,జగనన్న ప్రభు త్వం మాత్రం పేదల సంక్షేమమే నా నైజం అన్న రీతిలో పరిపాలన 2లో

# అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నాం

**- ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి**



అగ్నిన్యూస్,మార్కాపురం:అర్హతే ప్రామాణికంగా తీసుకొని ప్రజలకు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎస్సీ బీసీ కాలనీ లోని డ్వాక్రా బజార్ లో సోమవారం నియోజక వర్గంలోని లబ్ధిదారులకు అసైన్మెంట్ భూమికి సంపూర్ణ భూహక్కు పత్రాల 2లో

# మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకు ఘన నివాళి




అగ్ని న్యూస్,మార్కాపురం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయం నందు ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి,రోశయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ , ఎంపీపీ అరుణచెంచి రెడ్డి , జడ్పిటిసి నారు బాపన్ రెడ్డి,కౌన్సిలర్లు బుసెట్టి నాగేశ్వరావు, చంద్రశేఖర్, కరిముల్లా , నాయకులు ఉత్తంకుమార్,సతీష్, మహమ్మద్ , తదితరులు పాల్గొన్నారు..ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వర్యులు, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య వర్ధంతి సంద ర్భంగా స్థానిక అమ్మవారిశాల నందు రోశయ్య చిత్ర పటానికి మునిసిపల్ ఛైర్మన్, ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ, కమిటీ సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

# బీజేపీ నూతన కార్యాలయం ప్రారంభించిన

# జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం అసెంబ్లీ స్థాయిలో భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షు లు పివి శివారెడ్డి , జిల్లా ఇన్చార్జి పునుగుల రవిశంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పీవీ శివారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఇటీవల జరిగిన ఎన్నికలలో ఐదు రాష్ట్రాలు పోటీ చేయగా మూడు రాష్ట్రాలను కైవసం చేసుకుందని తెలియజేశారు.మన ఆంధ్రప్రదేశ్లో వచ్చే ఎన్ని కల్లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం మార్కాపురం అసెంబ్లీ కన్వీనర్ పివి కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కంభం వెంకటరమణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పిచ్చయ్య , అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి మొర్రి బోయిన చిన్నయ్య, సీనియర్ నాయకులు 2లో

## సంక్షేమ పథకాల సృష్టికర్త జగనన్న

కొనసాగించారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతంగా నిలిచింది అని అన్నారు. జగనన్న చేపట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమం నేరుగా ప్రజల దరి చేరిందన్నారు. అందుకే జగనన్న వై నాట్175 అంటున్నారని ఈ సందర్భంగా మంత్రి సురేష్ తెలియజేశారు. గతంలో కొందరు నాయకులు చివరకు పెన్షన్ కావాలన్నా జన్మభూమి కమిటీల పేరిట వారి అడుగులకు, మడుగులు వత్తే పరిస్థితి నెలకొందని, కానీ మన ప్రభుత్వంలో అటువంటి పరిస్థితులు లేవన్నారు.అర్హులై ఉంటే చాలునేరుగా పథకం వారి దరి చేరుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నాకిదే చివర అవకాశమంటూ ఒక నాయకుడు, ఒక్క ఛాన్స్ అంటూ మరో నాయకుడు, ప్రయత్నాలు చేస్తున్నారని వారిని నమ్మవద్దని ఆయన సూచించారు.నాయకుడనే వారు పలువురికి ఆదర్శవంతంగా నిలవాలని, అలా కాక అడ్డగోలుగా అధికారం చేపట్టిన ఒక నాయకుడు నాకు ఇదే చివరి అవకాశం అని కోరుతుంటే.., కనీసం రాజకీయాలపై అవగాహన లేని, గుర్తింపు లేని మరో నాయకుడు ఆయనకు భరోసాగా నిలిచారని.., ఇటువంటి నాయకులు రాజకీయాలకు అవసరమా అని ఆయన ప్రశ్నించారు.ఏ రాజకీయ నాయకుడైన ప్రజలకు జవాబు దారితనంగా ఉండాలని కానీ ప్రస్తుతం ప్రతిపక్ష హోదా లేని వారిరువురికి ఒకరు భరోసా, మరొకరున మ్మకమని ఆయన అన్నారు. ఇటువంటి వారిని నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని మంత్రి తెలిపారు. ఎక్కడో ఇతర రాష్ట్రాలలో ఎన్నికలు జరిగితే అక్కడతామే గెలుపొందిన రీతిలో వారి ప్రవర్తిస్తున్నారనిరాష్ట్ర ప్రజలు తెలివిగల వారని సక్రమంగా సంక్షేమ పథకాలను పొందిన ప్రతి ఒక్కరు రానున్న రోజుల్లో వైయస్సార్సీపీ ప్రభుత్వానికి మద్దతు తెలియజేస్తారని మరోమారు జగనన్న ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఈ సందర్భంగా మంత్రి సురేష్ తెలియజేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గృహాన్ని సందర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే కొన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపారు. కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక నాయకులు మూర్తి రెడ్డి, ఓబుల్ రెడ్డి, ఎంపీపీ కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ నూతన కార్యాలయం ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి

పైడిమర్రి శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు పైడిమర్రి రామచంద్ర , మండల అధ్యక్షులు సైక్యం శివప్రసాద్ రెడ్డి,లీగల్ సెల్ కన్వీనర్ కడియం రామయ్య యాదవ్, చలువాది మురళీ, మహిళా మోర్చా నాయకురాలు మద్దెల లక్ష్మీ, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు మిరియాల వాసవి, బిజెపి అధికార ప్రతినిధి పొట్టి సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగరి సత్యనారాయణ, బొచ్చు లక్ష్మారెడ్డి, పెద్దారవీడు మండల అధ్యక్షులు బొచ్చు కోటి రెడ్డి, దోర్నాల మండల అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి ,పలువురు జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నాం

పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ద్వారా తీసుకున్న అసైన్మెంట్ భూమికి సంపూర్ణ భూహక్కు ను లబ్ధిదారులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇస్తున్నారని అన్నారు. అలాగే గతంలో సీఎం జగన్ గృహ హక్కును కూడా లబ్ధిదారులకు ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని 4 మండలాల్లో సుమారు 1250 మంది లబ్ధిదారులకు 2264 ఎకరాల అసైన్మెంట్ భూమికి సంపూర్ణ హక్కులు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నారు బాపన్ రెడ్డి, మార్కాపురం, తర్లుపాడు ఎంపీపీలు పోరెడ్డి అరుణ, సూరెడ్డి భూలక్ష్మి లు, మార్కాపురం, పొదిలి మండలాల తహసీల్దార్లు మంజునాథ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, కొనకనమిట్ల,తర్లుపాడు తహశీల్దార్ లు,వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య లతో పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

సంపాదకీయం...,



# తెలంగాణ ప్రభావం ఆంధ్రా లో ఉంటుందా?

తెలంగాణ రాష్ట్రంలో అధికార బిఆర్ యస్ ను ఇంటికి పంపి కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకుంది. కర్ణాటకలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ, అదే ఊపులో తెలంగాణ పై దండయాత్ర చేసినట్లుగా జనం భావిస్తున్నారు. అదే దండయాత్ర ఎపీ లో వస్తుందని అంటున్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ నామమాత్రంగానే ఉందనే విషయం గుర్తించాలి. అయితే తెలంగాణలో సీఎం అభ్యర్థిగా ఫోకస్ అయిన రేవంత్ రెడ్డి చంద్రబాబుకు మానస పుత్రుడుగా చెప్పుకోవచ్చు. పైగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి నాయకులు,కార్యకర్తలు ప్రత్యక్షంగానే కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికిన విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలి. దీంతో జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ ను అధికారంలోకి రానివ్వకుండా మరోసారి కెసిఆర్ ను సీఎంగా చేయాలనే ప్రయత్నం చేశాడనే వాదనలు కూడా వినిపించాయి. అంటే టిడిపి, కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వగా, వైసిపి కెసిఆర్ కు మద్దతు ఇచ్చినట్లుగా జనం భావించారు. అనుకున్నట్లే టిడిపి మద్దతు, రకరకాల ప్రయోగాల తోటి కాంగ్రెస్ విజయభేరి మోగించింది. తెలంగాణలో కాంగ్రెస్ గెలిస్తే ఆంధ్రాలో టిడిపి నాయకులు సంకలు గుద్దుకుంటున్నారు. ఎందుకంటే వచ్చే ఎన్నికల్లో ఇక టిడిపి ఇక్కడ విజయం సాధిస్తుందని వారి లెక్క. నిజానికి చంద్రబాబు నాయుడు జైలు పాలైన తర్వాత టిడిపిలో ఒకింత అసహనం ఏర్పడినప్పటికీ, ప్రజల్లో చంద్రబాబు పట్ల సానుభూతి కూడా పెరిగింది వాస్తవం. ఆ తర్వాత ఆయన బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత ఒక్కసారిగా టిడిపిలో నూతన ఉత్తేజం కనిపించింది. ఇక తెలంగాణలో కాంగ్రెస్ గెలిచిన తర్వాత టిడిపి లోని ఉత్తేజం ఉరకలు ఎత్తుతున్నది అనేది ఇంకా వాస్తవం. వీటన్నిటిని పరిశీలిస్తే తెలంగాణలో అధికార పక్షం ఓటమి పాలైనట్లు, ఆంధ్రలో కూడా అధికారపక్షం ఇంటిదారి పట్టడం ఖాయం అని టిడిపి నాయకులు భావిస్తున్నారు. అలాంటి ఊపు, వాతావరణం, ఆంధ్రాలో ప్రస్తుతం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. మరి ఇది ఎంతవరకు అమలవుతుంది, ఎంతవరకు సాధ్యమవుతుంది, అనేది ముందు ముందు గాని తెలియదు.

## బూత్ కమిటీ సమావేశం నిర్వహించిన కందుల



అగ్ని న్యూస్, పొదిలి:మండలంలోని తలమల్ల, అన్నవరం పంచాయతీలలో టీడీపీ నాయకులు,మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ ఒడ్డి బూత్ కమిటీ సభ్యులతో సమావేశమై భవిష్యత్తు గ్యారంటీ బాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని సభ్యులకు సూచించారు.ఈ సందర్భంగా భవిష్యత్ కార్యాచరణ పై కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు పెదబాబు, ఓబుల్ రెడ్డి, ఖుర్దుస్, వెంకటేశ్వర రెడ్డి, ఆయా గ్రామల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కులగణన పై నేడు

## రౌండ్ టేబుల్ సమావేశం



అగ్ని న్యూస్, దోర్నాల: స్థానిక మండల పరిషత్ కార్యాలయము నందు నేడు కుల గణన పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాసర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడమైనదని, ఈసమావేశానికి మండల ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు, సచివాలయ పరిధిలో నియమించిన అధికారులు, ప్రతి ఒక్కరూ హాజరు కావాలని తెలిపారు.



## అట్టహాసంగా రెడ్డి సంక్షేమ సేవాసంఘం వనభోజనాలు

అగ్ని న్యూస్, మార్కాపురం: రెడ్ల సంక్షేమం కోసం రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఎప్పుడు ముందుంటుందని, రెడ్ల ఐక్యత కోసం కార్తీకమాస వనభోజన మహా సమ్మేళనాన్ని నిర్వహించామని ఆ సంఘం అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి తెలిపారు.రెడ్ల సామాజిక వర్గంలో ఐక్యతను పెంపొందించి అందరిని ఒకటి చేసేందుకు ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామంలోని శ్రీ కాశినాయన ఆశ్రమం నందు రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవ మహా సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెడ్డి సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర నాయకులు తూముకుంట ప్రతాప్ రెడ్డి, బిరు ప్రతాప్ రెడ్డి,మార్కాపురం శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి,మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి, శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, రాష్ట్ర వైసీపీ నాయకులు వెన్న హనుమారెడ్డి,ఖుషి వైద్యశాల వైద్యులు డాక్టర్ రవీంద్రారెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని కార్తీక వనభోజనం మహోత్సవంలో ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో శ్రీ అమలక లక్ష్మీనారాయణ స్వామి కోలాట బృందం అధ్యక్షురాలు గుంటక వనజాక్షి, కొల్లి విజయలక్ష్మి కోలాట బృందం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఆశ్రమంలోని కాశీ విశ్వేశ్వర స్వామి, అమ్మవారు కాశినాయనలను దర్శించుకొగా అర్చకులు దత్తమూర్తి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. వనభోజనాలలో పాల్గొనందుకు వచ్చిన దాదాపు 5,000 మంది భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రెడ్డి సంక్షేమ సేవా సంఘం సభ్యులు తగిన ఏర్పాట్లను చేశారు. మార్కాపురం పరిసర ప్రాంతాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా రెడ్ల సామాజిక వర్గం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక వనభోజనాన్ని చేశారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు అనాది నుండి రెడ్లు ఉపకారం చేసే వారే కానీ అపకారం చేసేవారు కాదని, పదిమందికి సహాయం చేయడంలో రెడ్లు ఎక్కడ ఉన్నా ముందుకు వస్తారని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను రెడ్డి సంక్షేమ సేవా సంఘం సభ్యులు శాలువతో సత్కరించి శ్రీ కాశినాయన ప్రతిమను అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సేవా సంఘం సభ్యులు కర్ణ నరసింహారెడ్డి, తిరుమలరెడ్డి రామిరెడ్డి, న్యూస్ 99 రామిరెడ్డి, తదితర సభ్యులు పాల్గొన్నారు.



## ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న సచివాలయాలు

అగ్ని న్యూస్,గిద్దలూరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సచివాలయాలలో సిబ్బంది సరిగా లేకపోవడంతో ప్రజల ఇక్కట్లు పడుతున్నారు. గిద్దలూరు లోని పెద్ద పోస్ట్ ఆఫీస్ సమీపంలోని రెండవ సచివాలయంలో అడ్మిన్ కుర్చీ ఎప్పుడు ఖాళీగానే కనిపిస్తుంది. అడ్మిన్ అనే వ్యక్తి అందరికంటే సచివాలయంలో ముందుగా ఉండి ప్రజలకు కావాల్సిన అన్ని పనులు చూసుకోవాల్సిన బాధ్యత ఉంది.కానీ ఈ సచివాలయంలో ఈ అడ్మిన్ ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తాడో తన కింద ఉండే సిబ్బంది కూడా తెలియకపోవడం మరొక విశేషం.ప్రభుత్వం రెవిన్యూ కార్యాలయం నుంచి చాలా పనులు సచివాలయానికి తరలించిన సంగతి ప్రజలకు విదితమే ..,కానీ ఇలాంటి అడ్మిన్ ల వల్ల కనీస అవసరాలు కూడా తీరక చెప్పులు అరిగేలా తిరుగుతున్నట్లు ప్రజలు గోడు వెళ్లబోసుకుంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వారిపై దృష్టి పెట్టి ప్రజల అవసరాల తగ్గట్టు సిబ్బంది ఉండాలనీ కోరుకుంటున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పట్టణ సమస్యలు పరిష్కరించాలి

### - బీజేపీ నాయకుల డిమాండ్



అగ్ని న్యూస్,గిద్దలూరు:పట్టణ సమస్యల పరిష్కారంకోసం గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్యని పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ శంకర్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు ,జిల్లా కార్య వర్గసభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు సోమవారం కలిశారు.గిద్దలూరు పట్టణం లో పెరుగుతున్న జనాభా కి అనుగుణంగా రోడ్ లు లేవని ఉన్న 20 అడుగుల రోడ్ల మీద చిరు వ్యాపారులు తోపుడు బండ్లు పెడుతూ ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందనీ కావున రోడ్ లకు మార్కింగ్ వేసి చిరు వ్యాపారులు వ్యాపారం చేసుకునే విధంగా మార్కింగ్ వేసి ప్రజల ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే స్థానికంగా ఉన్న కౌన్సిలర్లు కొంత మంది తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి కొన్ని చోట్ల వారి అనుచరులకు బంకులు పెడుతున్నారనీ అటు వంటి వాటిని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని నిరోధించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## నల్లబండ సచివాలయం చుట్టూ అక్రమంగా వెలసిన బంకులు



- ప్రేక్షక పాత్రలో నగర పంచాయతీ అధికారులు





అగ్ని న్యూస్, గిద్దలూరు:పట్టణంలోని నల్లబండ సచివాలయ కార్యాలయ ప్రహరీ గోడ వద్ద మరో రెండవ అక్రమ బంకును కొందరు ఏర్పాటు చేస్తున్నారు. సాక్షాత్తుగా సచివాలయం కార్యాలయం చుట్టే అక్రమాలు ఏర్పాటు చేస్తుంటే కార్యాలయానికి వచ్చే ప్రజలకు సచివాలయం కనిపించక తమ వాహనాలను ఎక్కడ ఏర్పాటు చేయాలనీ, ఈ విధంగా సచివాలయ కార్యాలయం చుట్టూ అక్రమాదారులు ఆక్రమించుకొని బంకులు ఏర్పాటు చేస్తుంటే సంబంధించిన నగర పంచాయతీ అధికారులు వార్డు, పట్టణ టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.



## విలేజ్ హెల్త్ క్లినిక్ ల ద్వారా మెరుగైన వైద్యం

అగ్ని న్యూస్,మార్కాపురం: విలేజ్ హెల్త్ క్లినిక్ ల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి తెలిపారు.మండలంలోని కొలభీమునిపాడు గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ ను ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి అధికారులు నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. సచివాలయం వద్ద వై ఎ పి నీడ్ జగన్ కార్యక్రమానికి హాజరై సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో గ్రామాలలోని ప్రభుత్వ సేవలను పూర్తిస్థాయిలో అందిస్తుందని తెలిపారు. ఆరోగ్య సంబందించిన సమస్యల కోసం ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా విలేజ్ హెల్త్ క్లినిక్ల ద్వారా గ్రామాల్లోనే వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, జడ్పిటిసి నారు బాపన్ రెడ్డి,సర్పంచ్ సుబ్బారెడ్డి,సచివాలయ సిబ్బంది, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాత్రిపూట రేషన్ బండి !

### - వేళాపాళా లేకుండా రేషన్


### - మళ్ళి రాం ఇప్పుడే రేషన్ తీసుకోండి







అగ్ని న్యూస్, పొదిలి: పొదిలిలో రేషన్ రాత్రి పూట కుడా అందిస్తున్నారు. స్థానిక తాలుకాఫీసు వీదిలో రాత్రి 9.30 సమయంలో రేషన్ వాహనం వీధి చివర నిలిపి కార్డుదారులందరూ అక్కడికి వచ్చి తీసుకొవాలని చెప్పడంతో మహిళలు అసహనం వ్యక్తం చేశారు.పగలు లేదా సాయంత్రం పూట రేషన్ బండి వస్తుంది,రాత్రి పూట రేషన్ బండి రావడం అది అందరు నిద్రకు ఉపక్రమించే సమయంలో రేషన్ బండి వద్ద పడిగాపులు కాయల్సి వస్తోందని వాపోతున్నారు. రేపు మళ్ళీ రాం ఇప్పుడే ఖచ్చితంగా రేషన్ తీసుకోవాలి అని చెప్పడంతో మహిళలు, వృద్దులు తీవ్ర ఇబ్బందికి గురయ్యారు. ఇకనైనా అధికారులు స్పందించి రాత్రిపూట కాకుండా ఉదయం నుంచి సాయంత్రం లోపు రేషన్ అందజేయాలని కొరుతున్నారు.




## మార్కండేశ్వరస్వామి కి ప్రత్యేక పూజలు

అగ్ని న్యూస్, మార్కాపురం: కార్తీకమాసం సోమవారం పురస్కరించుకొని పట్టణంలోని జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి విశేష అభిషేకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని,పూజాది కార్యక్రమాలు నిర్వహించుకున్నారు.కార్యక్రమాలను తేజ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు.కార్యక్రమాలనుచైర్మన్ వాలిచర్ల కేశవరావు, ధర్మకర్తలు ,ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డిలు పర్యవేక్షించారు.

# కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల యర్రగొండపాలెం కాంగ్రెస్ నాయకులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. ఏపిసిసి సభ్యులు, ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో దొరల అవినీతి కుటుంబ పాలనకు ప్రజలు విసిగి వేసారి ప్రగతి భవన్ కోటలు బీటలు వారేలా తీర్పునిచ్చారని, కాంగ్రెస్ పార్టీ మాటల పార్టీ కాదని చేతల పార్టీ అని ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్న పూర్తి నమ్మకం విశ్వాసంతో బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకిపట్టం కట్టారని అన్నారు.తెలంగాణలో నియంత నిరంకుశ, కుటుంబ పాలనను అక్కడి ప్రజలు ఏ విధంగా తిరస్కరించారో అలాగే ఇతర రాష్ట్రాలలో అధికారంలో ఉన్న నాయకుల అవినీతి అక్రమాలను ప్రజలు ఎంతో సహనంతో విజ్ఞతతో గమనిస్తున్నారని ఎన్నికల సమయంలో తమ ఓటు ద్వారా ప్రతాపం చూపిస్తారన్న విషయాన్ని అధికారంలో ఉన్న నాయకులు గమనించాలని హితవు పలికారు.అధికారం అశాశ్వతం మనం చేసే మంచి పనులు శాశ్వతమనే సత్యాన్ని గుర్తించాలని,అధికార దర్పంతో,అవినీతి సొమ్ముతో కుటుంబ పాలనతో విర్రవీగుతున్న నాయకులు తెలంగాణ ఎన్నికలను గుణపాఠంగా నేర్చుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 9 వ తేదీ ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేసి ప్రజల ఆశీస్సులతో పేద బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రజారంజకమైన సుపరిపాలనను అందిస్తుందని అన్నారు.దక్షిణ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ నిన్న కర్ణాటకలో నేడు తెలంగాణలో ఇప్పటికే తమిళనాడులో మిత్రపక్షంగా ప్రజల మన్ననలను పొందుతూ త్వరలో దక్షిణభారతదేశాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకుంటుందన్న దీమాను వ్యక్తం చేశారు.తెలంగాణ ఎన్నికల్లో ఆదరించిన ప్రజలకు గెలిచిన అభ్యర్థులకుసహకరించిన కార్యకర్తలకు వెన్నంటే ఉండి ప్రోత్సహించిన హై కమాండ్ పెద్దలకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి ,మంత్రు నాయక్, శివ బాలాజీ, దాసు చంటయ్య, ఏడుకొండలు ,నాసరయ్య, భాష ,నరసింహులు, అచ్చయ్య పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ప్రాణ,ఆస్తి నష్టం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలి







## - తూఫాన్ పై సీఎంతో టెలికాన్ఫరెన్స్ లో కలెక్టర్ దినేష్ కుమార్

అగ్ని న్యూస్, ఒంగోలు: మిచాంగ్ తుఫాను వలన ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. తీరప్రాంత ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేయడంతోపాటు ప్రజలను తుఫాను పునరావాస శిబిరాలకు తరలించామన్నారు. ఈ తుఫాను ప్రభావిత కోస్తా జిల్లాలలోని 8 మందికలెక్టర్లతో సోమవారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సహాయక, పునరావాస చర్యలలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలనీ, మానవతా దృక్పధంతో సంతృప్తికర స్థాయిలో బాధితులకు సహాయం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాలను పరిశీలించ డానికి తుఫాను ప్రభావిత ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారిని ప్రత్యేక అధికారిగా నియమిస్తున్నట్లు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కలెక్టర్ తో పాటు ఎస్.పి. మలికా గర్గ్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, ఏ.ఎస్.పి. నాగేశ్వరరావు పాల్గొన్నారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షనిర్వహించారు. వివిధ శాఖలు తీసుకోవాల్సిన చర్యలు, సమన్వయంపై దిశా నిర్దేశం చేసి ఈ వివరాలను అనంతరం కలెక్టర్ మీడియాకు వివరించారు.తుఫాను తీవ్రతపై మూడు రోజుల నుంచి తీరప్రాంత గ్రామాలను అప్రమత్తం చేస్తున్నామని జిల్లా నుంచి మత్స్యకారులెవరూ సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకుండా ముందుగానే వారికి అవగాహన కల్పించామన్నారు. ఫలితంగా పడవలు, ఇతర సామగ్రి ఒడ్డుకు చేర్చి భద్రం చేసుకున్నట్లు చెప్పారు. ఎక్కడా నీళ్లు నిలవకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టామని, పునరావాస కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. కొత్తపట్నం, సింగరాయకొండ, టంగుటూరు, ఒంగోలు, నాగులుప్పలపాడు మండలాలలోని తీరప్రాంత పూరిళ్లు, ఇతర ప్రమాదకర స్థితిలో ఉన్న పురాతన ఇళ్లలో ఉంటున్న వారిని తుఫాను పునరావాస శిబిరాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 18 వేల మందిపై ఈ తుఫాను ప్రభావం చూపుతుందని అంచనా వేశామన్నారు. వీరి కోసం 47 పునరావాస శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. పునరావాస శిబిరాలలో ఉంటున్న వారికి నాణ్యమైన ఆహారం, తాగునీరు, ఇతర వసతులు కల్పిస్తున్నట్లు, అవసరమైన మందులను కూడా అందుబాటులో ఉంచామన్నారు. తుఫాను సంబంధిత ఖర్చుల కోసం టి.ఆర్-27 కింద రాష్ట్ర ప్రభుత్వం మన జిల్లాకు కోటి రూపాయలు కేటాయించగా, శిబిరాలలో భోజనాలకు, ఇతర వస్తువుల కొనుగోలు కోసం తహశీల్దార్లకు తక్షణమే రూ.18 లక్షలు ప్రతి పునరావాస శిబిరానికి డిప్యూటీ తహశీల్దార్, ఈ.ఓ.పి.ఆర్.డి. వంటి అధికారులను ఇన్చార్జీలుగా నియమించామన్నారు. పరిస్థితి కుదుటపడి ఈ శిబిరాల నుంచి బాధితులు ఇళ్లకు వెళ్తున్నప్పుడు ఒక్కో కుటుంబానికి రూ.2500 ల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. నీళ్లు నిలిచి ఇళ్లలో నుంచి రెండు రోజుల పాటు బయటకు రాలేని పరిస్థితి ఉంటే ఆయా ప్రాంతాలలోని ఒక్కో కుటుంబానికి25 కేజీల బియ్యం,ఒక కేజీ చొప్పున కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళా దుంపలతోపాటు ఒక కేజీ వంట నూనె సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ దిశగా తీర ప్రాంతంలోని రేషన్ డీలర్ల షాపులకు సరుకులు పంపిణీ చేశామన్నారు.

### రంగంలోకి ప్రత్యేక బృందాలు

వర్షాలు,గాలుల వల్ల చెట్లు కూలితే వెంటనే వాటిని క్లియర్ చేసేలా పోలీసు, ఆర్ అండ్ బి, అగ్నిమాపక శాఖల సిబ్బందితో ప్రత్యేక బృందాలను నియమించి పోలీస్ స్టేషన్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.విద్యుత్ సరఫరాలో ఆటంకాలు లేకుండా, అదేవిధంగా ప్రమాదాలు చోటుచేసుకోకుండా అప్పటికప్పుడే స్పందించేలా సి.పి.డి.సి.ఎల్. తరపున 500 మంది సిబ్బందిని రంగంలోకి దించామన్నారు.జిల్లా స్పెషల్ ఆఫీసర్ ప్రద్యుమ్న...తీర ప్రాంత మండలాలలో పరిస్థితిని నిశితంగా గమనించడానికి మండల మరియు నియోజక వర్గ స్థాయిలో స్పెషల్ ఆఫీసర్లుగా సీనియర్ అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ తోపాటు ఎస్.పి. కార్యాలయంలోనూ ప్రత్యేకంగా కంట్రోల్ రూములను ఏర్పాటు చేశామన్నారు. మండల స్థాయి నుంచి ప్రతి రెండు గంటలకు ఒకసారి వివరాలను తెప్పించుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాలోని పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్ జిల్లాకు నియమించిన శ్రీ. పి.ఎస్. ప్రద్యుమ్నకు తెలియజేస్తు న్నామన్నారు.ప్రజలకు అండగా యంత్రాంగంతుఫాను సమయంలో అవసరమైన సహాయక చర్యలు చేపట్టేలా ఇతర శాఖలతో పోలీసు శాఖ కూడా సమన్వయంతో పనిచేస్తున్నట్లు జిల్లా ఎస్.పి. తెలిపారు.ఇప్పటికే జిల్లాకు చేరిన రెండు ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలతో కలిసి జిల్లా పోలీసు స్వాట్ కూడా ఒంగోలు, సింగరాయకొండలలో సిద్ధంగా ఉందన్నారు. తుఫాను సమయంలో సముద్ర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పిక్నిక్ కోసమంటూ సముద్ర తీరానికి వెళ్లరాదని స్పష్టం చేశారు. ఏ అవసరం, ఆపద ఎదురైనా 100 లేదా 1077కు ఫోన్ చేయాలని ఆమె సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డి.పి.ఓ. నారాయణ రెడ్డి, ఆర్.డబ్ల్యు. ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, సి.పి.డి.సి.ఎల్. ఎస్.ఈ. సత్యనారాయణ, జడ్పీ సి.ఈ.ఓ. జాలిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఉద్యానవన అధికారి గోపీచంద్ పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బేబీరాణి, ఇరిగేషన్ ఎస్.ఈ. లక్ష్మారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్.ఈ. కొండయ్య, డి.ఎం. హెచ్.ఓ. రాజ్యలక్ష్మి, డి.ఐ.ఓ.పద్మజ, జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీ, జిల్లా టి.బి.,కుష్టు నివారణ అధికారి సురేష్ కుమార్, డి.టి.సి. ఆర్.సుశీల, సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, డిప్యూటీ డి.ఈ.ఓ. అనితా రోజ్ రాణి, చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకు బి.ఉదయ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కొణిజేటి కి నివాళి అర్పించిన టీడీపీ నాయకులు

## త్రిపురాంతకేశ్వరునికి వెండి నామాలు వితరణ





అగ్ని న్యూస్, త్రిపురాంతకం: త్రిపురాంతకం లోని త్రిపురాంతకేశ్వరునికి భక్తులు వెండి నామాలు అందచేశారు.శ్రీ శృంగేరి శ్రీ వీరుపాక్ష శ్రీ పీఠం శ్రీ సాధనమ్ బ్రహ్మీ భూత శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శ్రీ శివ కల్యాణానంద భారతి మహాస్వామి వారి దివ్య అస్సిసుల తో స్వామి వారి శిష్యుడు రాయప్రోలు లక్ష్మి వెంకట సత్య పవన్ కుమార్ శాస్త్రి ఈ వెండి నామాలు అందచేశారు. వెండినామము 445 గ్రాములు,దీని ఖరీదు సుమారుగా రూ.67,135 అని అర్చకులు తెలిపారు సోమవారం అభిషేకం అనంతరం స్వామివారికి వెండి నామాలు అలంకరించామని అర్చకులు విశ్వం స్వామి తెలిపారు.



అగ్ని న్యూస్, మార్కాపురం:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సందర్భంగా సోమవారం టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు. మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి స్వగృహంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి కందుల ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు అందించారని, ఆయన సేవలు నిరూపమానమైనవని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక సార్లు ఆర్థిక మంత్రిగా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యదని దీన్నిబట్టి ఆయన కార్యదక్షత అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.అన్ని పార్టీలలో అయన అభిమానులు ఉన్నారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున, ఆలంపల్లి శ్రీనివాస్,లఘుమారపు శ్రీనివాస్, తాళ్ళపల్లి సత్యనారాయణ, ఆర్కేజే నరసింహారావు, మర్రి కొండలు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)